
అంబ పలుకు : 2
చిత్తూరు మురుగేశన్

# హే మహోదరి !

అమ్మా ! అమ్మోరు తల్లి !!

ఒక తల్లి నలుగురు పిల్లలను కని పోషిస్తుంది.

కానీ ఆ నలుగురు పిల్లలు కలిసి ఒక తల్లిని పోషించలేక

ఓల్డ్ ఏజ్ హోం పాలు చేస్తారు .

ఇంతమంది మానవులను కడుపారా కనకున్నా

కడుపులో పెట్టి దాస్తున్నా నిన్ను ఏ ఒక్కరూ

ఒక్క గుండెలో పెట్టుకో లేక నిన్ను నాలుగు గోడల మధ్య బంధించారు .

త్యాగేశుడని శివయ్యను కీర్తించే ఈ లోకం

నిన్ను త్యాగేశ్వ రి గా ఎందుకు గుర్తించలేదు

రా నీ విశ్వరూపం కన్నా విశాలమైన నా గుండెల్లో దాచుకుంటా

నాలుగు గోడల మధ్య వుండి నువ్వు సాధించిందేమి ?

వాస్తు దోషాలు అంటని / గ్రహదోషాలు స్పర్శించలేని

నా గుండెల్లో సుస్థిర వాసం చెయ్

ఆ గుండెల్లో ఉబుకుతున్నా కవితామృతాన్ని కడుపార త్రాగు.

నా శత్రువులు ద్రోహులు నా పేదరికం నా గుండెల్లో ఉన్నా రక్తాన్ని

పూర్తిగా పీల్చివేసినా

హిమాలయం కన్నా చల్లదనం,

హిమాలయం కన్నా తెల్లదనం

నువ్వు అయినా ఊహించలేని కొత్తదనం ఉట్టిపడే

గట్టి గుండే ఇది .

నువ్వు సరదా పుట్టి త్రిశూలం చేతబట్టి

ప్రళయకాల నృత్యం చేసినా అదరదు బెదరదు చెదరదు.

నేను వ్రాసిన పిచ్చి రాతలకే మురిసి పోయి నరకమంతటి పేదరికం నరకాగ్ని వంటి అనామకత్వంలో సైతం నా చుట్టు బుల్లి స్వర్గాన్ని నిర్మించి

మెరిసేట్లు చేశావు.

# అల్లిక

అమ్మా ! అమ్మోరు తల్లి !!
ఈ నామజపం బీజాక్షరాలే కాదు ఈ సృష్టిలో ఏ చిన్న చర్య స్వతంత్రమైన ది కాదని వాటి ముందు వెనుక హనుమన్న తోక లాంటి చర్యలు దాగి ఉంటాయి అని తెలుసుకోవటానికి ఇంత కాలం పట్టింది.

మరి నీ నామజపం నీ బీజ ద్యానాలు వృధా అవుతాయని నేననుకోను

ఈ చర్య ప్రతిచర్యల గంగోత్రి మరి ఎక్కడ ఉందో
ఇవి ఎప్పుడు ఎక్కడ ఎలా పరిసమాప్తి అవుతాయో ?

నేనెలా చెప్పగలను ?
గుడ్లప్పగించి చూడడం మినహా.
నేనేం చేయగలను? నిజానికి భూలోకవాసులైన మేమే గ్రహాంతర వాసులమ ని ఒక శాస్త్రవేత్త వెల్లడించాడు.

తోకచుక్కల నుండి తొలి జీవరాశి పుట్టిందని అతను చెబుతున్నాడు
మరి ఆ తోకచుక్క నీ ముక్కు ముక్కుపుడక అయ్యుండే అవకాశం లేకపోలేదు గా ?

అమ్మా ! అమ్మోరు తల్లి !!
నువ్వు లేదని నిరూపించే
సైన్సు కన్నా నువ్వు ఉన్నావని క్షణ క్షణం ఊరట నిచ్చే నా విశ్వాసమే మిన్న

అది అంధ విశ్వాసమని ఈ లోకము చెప్పనీ
నా ప్రజ్ఞ ప్రస్ఫుటంగా ప్రతిపాదిస్తోంది నువ్వు ఉన్నావని .

నా గతం చెబుతుంది నువ్వు ఉన్నావని.
వర్తమానం చెబుతుంది నువ్వున్నావని
భవిష్యత్తు కూడా నా ఈ విశ్వాసానికి బాసటగా నిలబడేలా నియంత్రిస్తా

అమ్మా ! అమ్మోరు తల్లి !! !
తెలిసీ తెలియక ఇన్ని పాపాలకు భాపల దృష్టిలో అపచారాలకు తెగించింది నన్ను వధించడానికి దిగి వస్తే అప్పుడన్నా

అమ్మ తనానికి నిలయమైన నీ ముఖాన్ని చూద్దామనే
వీరిని నా వైపుకు ఎలా ఆకర్షించేది ? కరుణించవే
ఓం శక్తీ !

ఇవన్నీ మధ్యంతర తీర్పులే

వీటిని సైతం నేను భద్రం చేయకుంటే
భావితరాలు నన్ను క్షమించవు.

ఇలాంటి ఆటవిడుపులు ఎన్నోసార్లు
నా జీవితంలో చోటుచేసుకున్నాయి
వాటిలో ఇది ఒకటి

నో ప్రాబ్లం !

కానీ నేను అల్ప మనవుణ్ణేగా ?
నేను అన్నీ పోగొట్టుకున్నాను
అన్ని పొందాను .
అలా పొందిన వాటిని సైతం పోగొట్టుకున్నాను.

20 సంవత్సరముల పోరు అనంతరం
మూడు సంవత్సరముల పాటు ఊరట కల్పించావు.

కాదనను.
మరి ఈ సీజ్ ఫైర్ ద్వారా నేను సాధించిందేమి?
ఎందుకు ఈ డ్రాగింగ్ ?

నేను త్వరగా ప్యేకప్ కావాలి అనుకుంటున్నా.
వీరిలో ఆధ్యాత్మిక జీవితం పట్ల
ఆసక్తి కలగించడానికి
వీరి దైనందిన సమస్యలకు
అల్టిమేట్ సొల్యూషన్ ఒక దానిని గట్టిగా ప్రతిపాదించి

గుట్టుగా నా ఈ బ్రతుకు గుట్టు
విప్ప కోవాలని చూశా

వీరికి ఎంత గట్టిగా వినిపించినా
వినిపించదని ఎంత దగ్గరగా
చూపినా కనిపించదని

## హే మహా రచయిత్రీ!

ఎన్నో కథలు వ్రాశాను.
ఎందరో మనుషుల జీవితాలను చూస్తున్నాను
వింటున్నాను.

మరేందరో మనుషుల జీవితపు సుఖః దుఖాల్లో
పాలు పంచుకున్నాను.
అయితే ..
అమ్మా ! అమ్మోరు తల్లి !!

నా కథలో మాత్రం ఎందుకే ఇంతటి డ్రాగింగ్?

నా తల్లికి కుచేలుని భార్య పేరు కుదిరింది  కాబట్టి ఈ దారిద్ర్యం
ఇలా వేంటాడుతుందా,?

పుట్టిన నాటి నుండి నేటి వరకు ఎదోరూపంలో
మరి  ఎదో మొతాదుల్లో దారిద్ర్యం .. దారిద్ర్యం ..

ఈ దారిద్రియాన్ని దగ్ధం చేసేందుకు
ఎంతగానో ఎదిగాను. మరి ఎంతగానో దిగజారాను.

కాని దారిద్ర్యంలో మాత్రం మార్పులేదు.

ఛాయలా ..నీడలా..... పాపంలా ....శాపంలా
వేంటాడుతునే వుంది ఏందుకమ్మా?

నేను భవిష్యత్తులో
కేవలం డబ్బు మనిషిగా పరివర్తన చెంది,
ఈ సమాజాన్ని దోచుకొని నా జాతకాన్ని సార్థకం  చేయ్యాలని,
ఈ ట్రిట్మేంటా అమ్మా !

అమ్మోరు తల్లి !! !.....

## పేక మేడ

అమ్మా ! అమ్మోరు తల్లి !!

రేప్ప పాటులో కుప్పకూలి పోగల

పేక మేడ నా జీవితం అని తెలుసు.

నాలో ఓ జ్యోతిలా వేలుగుతున్న నిన్ను

ఏ రంగుల కాయితమో ఏ ప్లాస్టిక్ చెత్తో

మూసెయ్య గలదని తెలుసు

ఆ జ్యోతి వీటిని కాల్చేయ్య గలదని తెలుసు

కరిగించెయ్య గలదని తెలుసు.

ఏన్నో సార్లు చెప్పా.

వీరి చెవులకు వినబడని

నీ గుసగుసలను

వీరి చెవులను తోలచి వేయగల

డేసిబల్స్ తో చెప్పా.

నేను అత్మాభిమానం గల మూర్ఖుడను,

పట్టిన పట్టు వీడని విక్రమార్కుడను

నా మనోబలం అతీతం మానవాతీతం

దైవా దీనం కొన్ని సందర్భాలలో దైవాతీతం

ఈ పుట్టుక పై లేదు మోజు

సదా సర్వ కాలం గాలి లొ దీపంలా

మీ కరుణా కటాక్షలకు

అర్రులు చాస్తు

మీ ద్రోహాలకు విస్తుపోతు విసిగి పోయాను.

నేననుకున్న పని చేయ్యకున్నా ఫర్వాలేదు.

భవిష్యత్తులో ఎవడన్నా దీనికై పూనుకొంటే

**తెరల తొలగింపు**

అమ్మా ! అమ్మోరు తల్లి !! !
నిజానికి నాకు మధ్యనున్న తెరలు
ఒక్కొక్కటే తెంచేస్తున్నావ్

నా చేత ఏ పాట పాడించాలని ఈ ముస్తాబు
నా చేత ఏ ఆట ఆడించాలని ఈ మానిటర్లు.
ఏ అరంగేట్రం కొరకే ఈ ఉబలాటం

అమ్మా ! అమ్మోరు తల్లి !! !
అందరికి ఇచ్చినంత పిడికిలతటి గుండె నాకూ ఇచ్చి
పిడుగులనే దించుతున్నావ్ !
ఎప్పుడు కురిపిస్తావే అమృత వర్షం ?

నీ పరీక్షలు పుట్టించే ఉత్కంఠతకు వణకడం ఒక వంతైతే
వీటిలో నెగ్గాక నువ్వు నాకు చెయ్యనున్న
సత్కారాలను తలచుకుంటే
కలిగే భయం మరోవంతు

నా పిచ్చిగీతలను పిచ్చెక్కించే
కళాఖండాలుగ మలచగల నేర్పరివి నీవు
ఆ విషయాన నాలో లేవు అనుమానాలు
మరీ ఎగ్జిబిషన్లా మిగిలి పోతానే (యే)మోనన్న జంకే
నా మనస్సును తొలిచేస్తూంది

అమ్మా ! అమ్మోరు తల్లి !!
ప్రేమను
గుర్తించే గుండెనిచ్చావు
ప్రేమను అందుకునే తెగింపునివ్వు
దక్కించుకునే త్యాగాన్నివ్వు

ఈ ప్రాపంచిక జీవితపు డైనోజర్
సహస్ర హస్తాలతో దానిని కబళించే
దుష్ప్రయత్నమే చేస్తే
వాటిని కండించే ఖడ్గం ధనం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Amba+Paluku+2**

* * *